క్లుప్తంగా

నేడు విశ్వబ్రాహ్మణ వనసమారాధన

ఖమ్మంఅర్బన్: నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈ నెల 25న (శనివారం) ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ వనసమారాధన కార్తీక మాస వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నగర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ వనసమారాధన కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వెగ్గళం వెంకటేశ్వర్లు, పాలకి వెంకటాచారి, ఎంఎంచారి కో ఆర్డినేటర్ల పర్యవేక్షణలో నగరంలోని పలు కేంద్రాల నుంచి బస్సులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

రేపు బ్రాహ్మణ బంధువులు..

ఖమ్మంగాంధీచౌక్: అర్చక, పురోహితుల, శ్రీవైష్ణవ, వైదిక, నియోగి, ప్రథమ శాఖల సహకారంతో ఆదివారం ఖమ్మం బ్రాహ్మణ బంధువుల కార్తీక వనసమారాధన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్తలు గంటెల శ్రీనివాసరావు, తాటికొండల సీతారామశాస్త్రిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని శ్రీనివాసనగర్ ఎంఎస్ఆర్ గార్డెన్స్ (మామిడి తోట)లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వన సమారాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కస్తూర్బాలో ప్యానెల్ బృందం తనిఖీ



రిజిస్టర్లను పరిశీలిస్తున్న హెచ్ఎం వీరస్వామి

కూసుమంచి: మండలంలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఎంఈఓ బీవీ రామాచారి ఆధ్వర్యాన కూసుమంచి ఉన్నత పాఠశాల హెచ్ఎం వీరస్వామి బృందం(ప్యానెల్ బృందం) తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో ముచ్చటించి వారి ప్రగతిని పరిశీలించారు. పాఠశాల రిజిస్టర్లతో పాటు వంట గది, హాస్టల్ గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ అజిత కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా నిలవాలి



మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ పార్టీకి మాదిగలు అండగా నిలవాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమ చంద్రోఖర్ కోరారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తొమ్మిదిన్నరేళ్ల నుంచి దళిత ముఖ్యమంత్రి హామీ నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి సీఎం కేసీఆర్ దళితులను మోసం చేశాడన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కృష్ణ మాదిగ చేతకాదు తానే చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మాదిగలకు అన్యాయం చేశారని విమర్శించారు. వర్గీకరణ చేస్తామని మోదీ చెప్పి మళ్లీ కమిటీ వేయడం కాలయాపన కోసమేనన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే డిసెంబర్ 4 నుంచి 22వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.కేవలం మూడు, నాలుగు చోట్ల గెలిచే బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రవీంద్రబాబు, రాకేశ్‌చంద్ర, కాంపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మంగళవారం
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	సౌండ్ పార్టీ
ఆదిత్య	ఆది కేశవ
శ్రీనివాస	కోట బొమ్మాళి పీఎస్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	3
వంకాయ	40		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	34		20
కాకర	34	చుక్కకూర	3
బోడ కాకర	100		10
బీర	40	తోటకూర	3
దొండ	34		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	100		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	16		10
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	36		20
క్యాప్సికం	36	-ఖమ్మం వ్యవసాయం	

ఓటర్లకు ఇబ్బంది రానివ్వొద్దు...



నేలకొండపల్లి పోలింగ్ కేంద్రంలో ఆరా తీస్తున్న డీఈఈ చంద్రశేఖర్

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను ఆర్అండ్‌బీ డీఈఈ చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మన ఊరు మన బడిలో ఉన్న 13 పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా రంగులు వేయిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీరు, టాయిలెట్లు, పరిసరాల పరిశుభ్రత వంటి ఇబ్బందులు రాకుండా చూడాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. ఆయన వెంట ఆయా పాఠశాల హెచ్ఎంలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న పిట్టల రవీందర్

ఖమ్మం మామిళ్లగూడెం: ముదిరాజులు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ సౌకర్యాన్ని అనుభవించకపోవటానికి కారణం కాంగ్రెస్సే ప్రధాన కారణమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ సలహాదారుడు పిట్టల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల వెంకటనర్సయ్య ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ముదిరాజులకు బీసీ–డీ గ్రూపులో చేర్చి తీవ్రమైన అన్యాయం చేసిందని మండిపడ్డారు. ముదిరాజుల రిజర్వేషన్ సమస్య సుప్రీం కోర్టు నుంచి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ పరిధిలోకి తీసుకురావడంలో బీఆర్ఎస్ కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతారావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత తీసుకొని అభివృద్ధి చేశా..



ఖమ్మంమయూరిసెంటర్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న పువ్వాడ



దివ్యాంగురాలికి ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తూ..



26వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పువ్వాడ వసంతలక్ష్మి

ఎన్నికల ప్రచారంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం: తాను పుట్టి పెరిగిన ఖమ్మంపై మమకారంతో బాధ్యత తీసుకొని అన్ని డివిజన్లను అభివృద్ధి చేసి మీ చెంతకు తీసుకొచ్చానని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని 8వ డివిజన్ గోపాలపురం, ఎల్‌బీనగర్‌లో రోడ్ షో, 49వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రచారంలో భాగంగా స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి గురించి ప్రజలతో పువ్వాడ ముచ్చటించారు. అనంతరం పువ్వాడ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూస్తే సంతృప్తిగా ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ఖమ్మం నగరాన్ని తీర్చిదిద్ది గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేశానన్నారు. తండాలను పంచాయతీలుగా చేసి గిరిజన బిడ్డలే సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లుగా ఉండేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కొందరికి నమ్మి పదవి ఇస్తే మోసం చేస్తున్నారని, అయినా ప్రజలందరూ బీఆర్ఎస్ వైపు ఉన్నారని తెలిపారు. తనకు మరో అవకాశం ఇస్తే ఖమ్మం నియోజకవర్గాన్ని అగ్ర నగరాల పక్కన నిలబెడతానని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు దేవభక్తుని కిషోర్, వాంకుడోత్ సురేశ్, పిన్ని కోటేశ్వరరావు, చెన్నబోయిన సైదులు, వెంకటనారాయణ, వైస్ఎంపీపీ గుత్తా రవి, మండల పార్టీ అధ్యక్షుడు వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ తన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి శుక్రవారం నగరంలోని 26, 41వ డివిజన్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా.. నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ శ్రేణులు..

ఖమ్మంకు చెందిన వంద కుటుంబాలు టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా.. పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చల్లగుండ్ల లెనిన్, రావూరి సత్యనారాయణ, జూకంటి శంకర్, శివరాం, పసుపులేటి గణేశ్, చల్లగుండ్ల జ్యోతి, తాటికొండ విజయ్, రవీంద్రచారి,రాయల రవిచంద్ర తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే ప్రజా సంక్షేమం..



నేలకొండపల్లి: మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మంరూరల్: కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పొంగులేటి ప్రసాదరెడ్డి

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం/నేలకొండపల్లి:కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్, బీజేపీ కొట్టుకుపోవడం ఖాయమని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని, అందుకోసం ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారాల్లో ఆయన మాట్లాడారు. అమరుల త్యాగాలతో శ్రీమతి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ ఇస్తే.. కల్వకుంట్ల కుటుంబం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నో ఆశలతో ఉన్న నిరుద్యోగుల ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం కల్వకుంట్ల కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు, రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఉపేందర్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం కూడా తీసుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారారని, తమను ఓడించేందుకు కేసీఆర్ రూ.300 కోట్లు స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థికి ఇచ్చారన్నారు. కేసీఆర్ పంపించిన డబ్బులు మన డబ్బేనని వాటిని తీసుకుని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీలు రమ్య, మంగీలాల్, నాగేశ్వరరావు, భానుప్రసాద్, వెంకన్న, సత్యనారాయణ, ఏడుకొండలు, కిశోర్, నరేశ్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, అశోక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీఎస్పీ ఒక్కటే..

ఖమ్మంరూరల్: బీఆర్ఎస్, బీఎస్పీ ఒక్కటేనని, కాంగ్రెస్‌తోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల మజీద్‌లో నమాజ్ పూర్తి చేసుకుని వస్తున్న ముస్లింలను ఆయన కలిసి మాట్లాడి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మండలంలోని కాచిరాజుగూడెంలో 150 కుటుంబాలు ప్రసాదరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు మాలోత్ సుజాత, బుల్లిబాయి, కూమా, ఇస్లావత్ మంగమ్మ తదితరులున్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే భవిష్యత్ ఆగమే..



ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ

ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ

కామేపల్లి: కాంగ్రెస్ పార్టీకి గ్యారంటీ, వారంటీ లేదని.. ఆ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్‌హరిప్రియ వెల్లడించారు. ఈ విషయాన్ని గుర్తించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. కామేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేసిన ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుండగా.. ఆ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గ్యారంటీల పేరిట వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌తో పేదలకు దక్కేది ఏమి లేదన్నారు. కానీ నియోజకవర్గంలో గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో చేసి చూపించానని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు, నాయకులు తీర్థాల చిదంబరరావు, బోడేపూడి అనురాధ, గుంపెనపల్లి అనంతరాములు, మూడ్ దుర్గాజ్యోతి, జాటోత్ జాయ్‌లూసీ, మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, బోడేపూడి వీరప్రతాప్, వడియాల కృష్ణారెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా హరి, ఆంతోటి అచ్చయ్య, అజ్మీరా రాజు, తూము బాబు, చల్లా నాగేంద్రబాబు, దండగల దేవేందర్, భట్టు శంకర్, కేలోత్ భాస్కర్, కొనకంచి శంకర్, ఉప్పుగండ్ల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

‘తమ్మినేని’ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



తల్లంపాడులో ఓట్లు అభ్యర్థిస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంరూరల్: పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి సీపీఎం నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు వెళ్లి నిజాయతీపరులకే ఓటు వేయాలని అభ్యర్థించాలని తెలిపారు. సీపీఎం నాయకులు బి.రమేశ్ మాట్లాడుతూ.. బూర్జువా పార్టీ నాయకులు తమ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఓటర్లకు ఎరవేస్తున్నారని తెలిపారు. ఓటర్లకు నగదును పంపిణీ చేస్తున్న సమయంలో తాను ఓటు వేయడమే కాకుండా తమ అభ్యర్థి వీరభద్రం ఖర్చుల కోసం తల్లంపాడు గ్రామానికి చెందిన యామిని వీరమ్మ రూ. 2వేలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, ఎస్.కోటయ్య, తమ్మినేని సంఘమిత్ర, వి.సుదర్శన్‌రెడ్డి, ఎడవల్లి వెంకట్రామయ్య, పెండ్యాల సుమతి, ఉపేందర్, సీతారాంరెడ్డి, నాగేశ్వరరావు, కర్లపూడి వెంకటేశ్వర్లు, తూమాటి వెంకటేశ్వర్లు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పాలేరును అభివృద్ధి చేశా..

- కమీషన్లు తీసుకున్నట్లు నిరూపిస్తే తక్షణమే పోటీ నుంచి తప్పుకుంటా
- ఎన్నికల ప్రచారంలో పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల్లో తాను 30శాతం కమీషన్ తీసుకున్నట్లు ఆరోపిస్తున్న వారు అది నిజమని నిరూపిస్తే తక్షణమే పోటీ నుంచి తప్పుకుంటానని తెలిపారు. గత ఐదేళ్లుగా ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకొని రాజకీయాలకతీతంగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో కందాళ పాల్గొని మాట్లాడారు. పాలేరులో శాంతిభద్రతలు క్షీణించాయని అంటున్న వారు గత ఐదేళ్లలో నియోజకవర్గంలో పరిస్థితి ఎలా ఉందో ప్రజలకు తెలుసునని, తాను ఎవరిపై కేసులు నమోదు చేయించలేదని, ఎవరైనా కేసులు పనిమీద వస్తే ఎటు న్యాయం ఉంటే వారి పక్షానే ఉండాలని పోలీసులకు తెలిపానని పేర్కొన్నారు. నీతివంతమైన రాజకీయాలు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. మళ్లీ వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా తానే ఉండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మట్టిరోడ్లు కనబడకుండా సీసీ రోడ్లు వేయిస్తానని పేర్కొన్నారు. అదే విధంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎప్పుడో ఒక్కసారి మన ఊళ్లోకి వచ్చి వెళ్లే వాళ్లు కావాలా? మీకు నిత్యం అందుబాటులో ఉంటూ పాలేరు ప్రజలే తన కుటుంబంగా భావించే కందాళ కావాలో మీరే నిర్ణయించుకొని ఓటు వేయాలని తెలిపారు. అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ తోడుగా ఉన్న కందాళను మరోసారి దీవించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఎన్నికల సమన్వయకర్త బానోత్ చంద్రావతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి సదస్సుకు ‘ఎస్‌బీఐటీ’కి ఆహ్వానం



శరవాణన్‌ను సన్మానిస్తున్న చైర్మన్ కృష్ణ

ఖమ్మంసహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చే నెల 20న జరగబోయే 55వ బ్రిడ్జి సదస్సుకు ఆహ్వానం అందగా.. శుక్రవారం ఐసీటీ అకాడమీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శరవాణన్ కళాశాలలో చైర్మన్ గుండాల కృష్ణకు అందజేశారు. కళాశాలలు, కార్పొరేట్ సంస్థలను అనుసంధానం చేసేందుకు నిర్వహించే ఈ బ్రిడ్జి సదస్సు వల్ల విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు ఉద్యోగాల అన్వేషణకు ఒక వారధిగా ఉపయోగపడుతుందని శరవాణన్ పేర్కొన్నారు. ఈ సదస్సు తమ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఒక మంచి పరిణామం అవుతుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీ అకాడమీ అసోసియేట్ రాష్ట్ర హెడ్ బి.గోపాల్, ఐసీటీ రిలేషన్‌షిప్ మేనేజర్ ఎస్‌కె. గౌస్‌పాషా, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అమిత్ బిందాజ్, అకడమిక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు .

శ్రీ వేంకటేశ్వర గోశాలలో తులసీ దామోదర కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

ఖమ్మంఅర్బన్: నగరంలోని టేకులపల్లిలో గల శ్రీవేంకటేశ్వర గోశాలలో శుక్రవారం తులసీ దామోదర కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆరుట్ల శ్రీనివాసచార్యులు కల్యాణతంతును నిర్వహించగా.. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

నేడు పూజలు..

గోశాలలో శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సహస్రనామ పూజ, సప్త గోపూజ, రాహు కేతువుల పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

గొర్రెలు ఇవ్వకుండా మోసం చేశారు..



మాట్లాడుతున్న మేకల మల్లిబాబుయాదవ్

నేలకొండపల్లి: యాదవ, కురుమలకు మాయమాటలు చెప్పి డీడీలు తీయించి గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్‌ను గద్దె దించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ, కురుమలు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే పాలేరులో పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వెన్నపూసల సీతారాములు, బమ్మిడి శ్రీనివాస్, మల్లెబోయిన శ్రీనివాసరావు, మార్తి కోటి, మన్నె రవి, కనకబండి రమేశ్, చిలకల భూషయ్య, మన్నె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలు... ముమ్మరం

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం...

ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మంమామిళ్లగూడెం: నగరంలోని మమత ఆస్పత్రి, హార్వెస్ట్ స్కూల్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.వీ. కృష్ణారావు ఆధ్వర్యాన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ బచ్చల పద్మాచారి, కామ ప్రభాకర్, బోడ వీరన్న, భూక్యా శ్రీనివాస్‌నాయక్, బట్టు రాజేందర్‌నాయక్, షేక్.మస్తాన్, బాసాటి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

వేపకుంట్లలో స్వతంత్ర అభ్యర్థి..

రఘునాథపాలెం: ఖమ్మం స్వతంత్ర అభ్యర్థిగా మండలంలోని వేపకుంట్లలో గుర్రం సత్యనారాయణ శుక్రవారం రాత్రి ప్రచారం జోరుగా సాగించారు. పుట్టిన ఊర్లో పెద్ద ఎత్తున కోలాట నృత్య ప్రదర్శనతో ర్యాలీగా వెళ్లి ఓటర్లును కలిసి ఓడ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.

డివిజన్లలో తుమ్మల...

ఖమ్మంవన్‌టౌన్/రఘునాథపాలెం: ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. నగరంలోని 40,42వ డివిజన్‌లలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్, రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను మంచి పనిమంతుడనని, హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపిస్తే జీతానికి పెట్టు కొట్టే మీ రుణం తీర్చుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో చోటేబాబా, ఖాదర్ బాబా, నాగుల్ మీరా, హైమద్, పాషా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు, ఎంపీటీసీ లక్ష్మి, సొసైటీ చైర్మన్ తాతా రఘురాం, గుడిపుడి రామారావు, తదితరులు పాల్గొన్నారు.